విడిప్రతి వెల ౧ అణా

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬ ౧౦౧౨౬౩ ఏప్రిలు 13 వ తేది 1936 సోమవారము — అర్థ సం॥ చందా రూ ౩

తూపుబజారు, హైదరాబాదు - దక్కన్.

సంపుటము ౧౦ [illegible] సంచిక ౯౨

గవర్నరైన ఆంధ్రుడు

ఆంధ్రుల కొక సూచన

[illegible]

చరిత్ర

[illegible]

సూచన

[illegible]

ప్రకటన

ఇందుమూలముగ అందరికిని తెలియజేయున దేమనగా [illegible] మా తండ్రిగారి [illegible] [illegible] మా తండ్రియున్న [illegible] ఇద్దరు చిన్నలుయును [illegible] [illegible] [illegible] [illegible] అప్పులు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] మా అనుమతిలేని [illegible] [illegible] [illegible] గలవనియు, ముందు [illegible] [illegible] [illegible] యున్నకూడదనియు [illegible] గా స్పష్టపరచుచున్నాము.

ఇట్లు
బలికిరి రాజన్న[illegible]
బలికిరి రాజలింగయ్య
సాక్షి. లక్ష్మీనారాయణ [illegible]
[illegible]
హైదరాబాదు
౨ ఖుర్దాదు ౪౬ ఫ.



గ్రామ సమాచారములు

కోపాలులో హరిజనులకు

[illegible]

యోగముచే రోగనివారణ చేయు అన్నపిళ్ళలు

[illegible]

ఆహ్వానపత్రిక

[illegible]

గొల్లవాండవలె అరచుపాములు

[illegible]

పాత్రిలోనమాజువిషయమై ప్రోత్సాహము

[illegible]

ఔరంగాబాదు సైన్య శిబిరము నిజాం ప్రభువుగారికి?

[illegible]

ఔరంగాబాదులో ధనాపహరణ

[illegible]

ఆహ్మారులో మార్కెట్టు ప్రారంభోత్సవము

[illegible]

జిల్లాలలో అదాలతులలో మొకద్దమాలసంఖ్య తగ్గుట

[illegible]

శ్రీ బాలభారతి ఆంధ్ర భాషా నిలయ వార్షికోత్సవము

[illegible]

హరిజనులకు సవర్ణులతో పాటు దేవప్రసాదము

[illegible]

చటుగోపలో ఆర్యసమాజ వార్షికోత్సవము

[illegible]

స్థానిక వార్తలు

నిజాంరాష్ట్రములో గ్రామములకు బ్రాడ్ కాస్టింగు చేయువిధము

[illegible]

నిజాంరాష్ట్రమునకు మానసిక చికిత్సాశాల

[illegible]

దిమైసూరు ఇన్షూరెన్సు కంపెనీ, లిమిటెడు.

[illegible] మైసూరు ఇన్షూరెన్సు కంపెనీ, [illegible] మేనేజరు [illegible] వి. [illegible] 12 వ తేదీ [illegible] హైదరాబాదు [illegible] లో [illegible]

[illegible] ప్రతినిధ్య [చీఫ్ ఏజన్సీ] ము [illegible] వద్ద [illegible] లో [illegible]

మ. ఘ. వ. నిజాంస్టేటు రైల్వే

ప్రకటన

రైల్వే [illegible] 1936

మీ యిచ్ఛవచ్చిన ప్రయాణపు

[illegible] టిక్కెట్లు

ప్రత్యేకమైన ఈస్టరు తగ్గింపు

"మీ యిచ్ఛవచ్చిన ప్రయాణపు టిక్కెట్లు"

[illegible] ముందటి ప్రకటన [illegible] యిచ్చుటకు తెలుపుచున్నాము [illegible] టిక్కెట్లు [illegible] కాలము, అనగా 18వ తేదినుంచి 1936 ఏప్రిలు 27 వ తేది వరకు [illegible]. అయితే 1936 ఏప్రిలు 27 వ తేది [illegible] తిరుగు [illegible] పూర్తి [illegible].

చీపుకమర్షియల్ మేనేజరు

[illegible]

హైదరాబాదు ఆయుర్వేద వైద్యసంఘము

(నాలుగవ [illegible] సమావేశము)

[illegible] (శుక్రవారము) [illegible] ఆయుర్వేద [illegible] అంగీకరించబడెను

[illegible] ఆయుర్వేద శాస్త్ర ప్రకారము [illegible] సమర్థించెను.

[illegible] శాస్త్రము ప్రకారము [illegible] శాస్త్ర ప్రకారము [illegible] తీర్మానింపబడెను

[illegible]

[illegible] రామమూర్తి పంతులుగారు మోటరుతో లైటుతో [illegible]

[illegible] ఓఢ్రరాష్ట్రములో [illegible]

[illegible] రామమూర్తి పంతు [illegible] పర్లాకిమిడి [illegible] ఓఢ్రరాష్ట్రము [illegible] పర్లాకిమిడి [illegible] ఆంధ్రులు [illegible]

[illegible] గారు

[illegible]


లండను యూనివర్సిటీ [illegible] పరీక్షలో [illegible] టెక్నికల్ ఇన్‌స్టిట్యూటు విజయము

[illegible] టెక్నికల్ [illegible] లో గెలుపు పొందిరి

౧ [illegible]

౨ [illegible]

౩ [illegible] ప్రసాదరావుగారు



గోలకొండపత్రిక

భావ నామ సం॥ వైశ్ర ౭॥ ౬

సోమవారము

మన ప్రభువుగారి భావౌన్నత్యము

ఇటీవల అలీఘర్ విద్యాపీఠములో విద్యార్థులకు ఉపదేశము చేయుచు శ్రీ మ. ఘ. న. [illegible] ప్రభువుగారిట్లు సెలవిచ్చిరి:

"ఇప్పటి విద్యార్థులకు మతోపదేశము పిచ్చియొక్క వాసనకూడ లేకుండగా విశాలగుణబోధ చేయుమని నిశ్చయించుచున్నాము."

ఇది సువర్ణాక్షరములతో ప్రతి భారతీయుని హృదయఫలకమున్న చెక్కించి యుంచదగిన అమూల్యోపదేశ రత్నములు. ఈపూర్త్రపకారము రాజులుగాని రైతులుగాని ఏమతమువారు జేసిన వారుగాని నిజమైన హృదయముతో మనస్ఫూర్తిగా (మాటలతో మాత్రమే గాక) ఆచరణలో నుంచినచో భారత దేశము ఒకసంవత్సరము లోపలనే నందనవనము (Garden of Eden) కాదా?

కాని మన గ్రహచారవశాత్తు ఈ గొప్ప పండితులుండి భారతదేశములో నే దేశమందును లేనట్టి విషమపరిస్థితు లేర్పడినవి. ముఖ్యముగా హిందూ మహమ్మదీయులు ఎలుకపిల్లులవలె ఒకరినొకరు శత్రువులని భావించుకొనుటయు, ఏ భాగమందు చూచినను కలహించుటయు ఘోరదురంతములు చేయుటయు కనుచున్నాము, వినుచున్నాము. తుదకు మన రాష్ట్రములో సహితము అనంతము జిల్లాలలోను నిజామాబాదు మొదలగు చోట్ల అల్లరులు జరిగెకదా!

మన ప్రభువుగారి యోజనానుసారము సకల దేశములు అనాదినుండి యుండిన ఇట్టి వారికి ఇచ్చిన ప్రోత్సాహము చేయుదురు. ఈనాడు, పాశ్చాత్యవంటి దేశాలలో భావవైశాల్యము, పూర్వ సంకుచితము, దేశాభ్యున్నతియందు దేశ దృష్టి కలిగి కాలానుగుణ్యముగ నవసరములగు మార్పులు గావించుకొనిరి. తుదకు భారతీయుల కాదేశమునందు గౌరవముకూడ తగ్గుచున్నది. ఈరాష్ట్రలో భారతీయులను లేకుండ చేయుచున్నారు. పశ్చాత్యులో మొన్ననే మొదటి రంపముగలో భారతీయులను రానీయక నిషేధింపు చేయుచు, గావించిన యూరపువలన బ్రాహ్మణ స్థానాపేక్ష నష్టము చేసిన భారతీయులకు సిగ్గు కలుగక మానదు.

కావున మరల మేము చెప్పునదే మన మా ప్రభువుగారి సదుద్దేశము ప్రకారము హిందూ మహమ్మదీయులిరువురు సుఖింతురుగాక. ఈ యుపదేశము కనీ మతములో నింకిపోయి, ఎదుర్కొను క్షేమమును.

ఎచ్చటచూచినను యీ యుపదేశము లన్నవాక్యము కర్మలలో నాచరించబడవలెను (కేవలము వాక్య సహాయ కారి కాజాలదనునది మరువకూడదు సుమా!) అచ్చటచ్చట—

౧ హిందూ ముసల్మానుల కలహము లుండవు.

౨ హిందూ ముసల్మానులలో పరస్పర విశ్వాసరాహిత్యము లుండవు.

౩ ఉభయ మతస్థులు మాకే నౌకరీలన్ని మాకే అధికారాలన్ని, మాకే విద్య అంతా, మాభాషకే ప్రాధాన్యమియ్యవలె, మాకే అన్ని సౌకర్యము లుండవలె, మేము చెప్పినట్లు మీరు వినవలె, ఇత్యాది అల్పబుద్ధి ప్రకటనము లుండనే యుండవు.

౪ దేశములో ధర్మము నాలుగు కాళ్లపై నడచును.

ఆకాల మెన్నడు వచ్చునో యేమో!

—

శ్రీ మ. ఘ. ఏ. ప్రభువుగారు

ఎండ కాలములో మేనెల యందు రెండుమూడు వారములు బెంగుళూరులోనుండ గోరుచున్నట్లు తెలియుచున్నది.

—

"ఉలమాయె దకన్" సంఘము

మనరాష్ట్రములో మహమ్మదీయ పూర్వాచారపరాయణుల సంఘమొకటి కలదు. దీని కార్యదర్శికి నెలకు నూరు రూపాయల జీతమును ప్రభువుగారు అనుగ్రహపూర్వకముగా ఏర్పరచిరి.

—

గ్రోహన్మాను హత్య

నాలుగు సంవత్సరముల క్రింద మూసీనదిలో మార్వాడి గ్రోహన్మాని శవము దొరకియుండెను. హంతకునిజాడ ఇప్పటివరకు దొరకియుండలేదు. అందువలన అన్వేషకారమును పోలీసువారు త్రోసివేసిరి.

కాని ఇటీవల నిందితుడు ఒకదేవాలయములో ముషీరాబాదు సమీపమున పట్టుబడెనని తెలిసినది.

—

ఇంగ్లీషు రాత్రి పాఠశాల

బేగంబజారు దర్వాజా దబీర్పుర అను వీధిలో ఈపాఠశాల ఆక్టోబరునుండి తెరువబడునని యు ప్రతిదినము రాత్రివేళ ఇంగ్లీషు నేర్పబడునని యు, ఫీజులేకుండ బోధించుచున్నారు.

—

కన్నప్పుడో గలు వట్టెను దుడు

ముగ్గురు కన్నప్పుడో గలు [illegible] పోలీసువారిచే పట్టుకొనబడియున్నారు [illegible]

సుల్తానుబజారు బాలికల ఉన్నతపాఠశాలలో కృతిసమర్పణోత్సవము

షేక్స్పియరయొక్క ఆంగ్లనాటకమునకు ఆంధ్ర నవాదకావ్యము ఒకవిద్యార్థినిచే ఎంచితము

—

సుల్తాను బాజారు బాలిక పాఠశాలలో తెలుగుపండితులు వెంకటకేశవయ్యగారి ప్రోత్సాహముచే కవిత్వబీజము అతివేగముగ వృద్ధిచెందుచున్నట్లు గనబడుచున్నది. గతమంగళవారము (౭–౪–౩౮) సాయంకాలము సంవత్సరాంతమున విద్యార్థినులు గురువులసెలవు గైకొనుట జరిగినపుడు పలువురుపెద్దలు వారివారికి తోచిన ప్రకారము బాలికల ఉన్నతపాఠశాలవలని లాభములను ప్రశంసించి విద్యార్థినులకు హితోపదేశము చేసినతర్వాత, శ్రీయుత చక్కకొండ నరసింహారావుగారు పనిమిది సంవత్సరములలో నీపాఠశాల కవయిత్రులను, గాయకులను, హరిదాసులను, అష్టావధానులను చిత్రలేఖకులను, ప్రథమ చికిత్సాసహాయకులను సిద్ధముచేయగలిగినందుకు గర్వించవలసియున్న" దనిరట. కవయిత్రులసంఖ్య పెరుగుచున్నదనుటకు మాత్ర భారతిలో విద్యార్థినులపద్యములు నిదర్శనములు. ఆనిదర్శనము లన్నిటికంటె మించినది గత మంగళవారము నాడు లభించినది.

కృతిసమర్పణోత్సవము

భారతీ రత్నాకరాంబయను ప్రవేశపరీక్షా విద్యార్థిని [ప్రవేశపరీక్ష చదువుచున్న దో, లేక ఈసంవత్సరము అపరీక్షకు పోవుచున్న దో స్పష్టముగా లేదు] ఆంగ్లభాషలో షేక్స్పియరు మహాకవిరచించిన "As you like It" (మీయిష్టము) అను నాటకమును "నిర్మల" యను ఆంధ్రకావ్యముగా ననువదించి నాడు గురువగు బిరుదు వెంకటకేశవయ్యగారికి అంకితమిచ్చెను. కావ్యకృతితోకూడ అందరు బాలికలును చేరి ఒకచిన్న వెండిపళ్లెరమును గురుదక్షిణగా సమర్పించిరి. శ్రీమతి వ. ఇందిరాదేవిగారు, లక్ష్మీబాయి, సావిత్రీదేవి, కౌసల్యాదేవియను విద్యార్థినులు గురువుగారికి రేమకృతజ్ఞతలను విన్నవించుకొనిరి.

సభికులు

ఈసభకు ఈసంవత్సరపు విద్యార్థినులేగాక ప్రాతవిద్యార్థినులును, ఉపాధ్యాయవర్గమును, కార్యనిర్వాహకాధికారులును, ఇతరులుగూడ కొందరును వచ్చియుండిరి.

మాతృభారతిని మరువకుడు

సహోపాధ్యాయినిగారగు శ్రీమతి సుందరమ్మగారు బాలికలకు హితోపదేశము చేయుచు, పాఠశాలవదలినను మాతృభారతిని మరువక, ఉత్తమవ్యాసములను వ్రాయుచు పోషించుకొనవలెనని యుండువనిరి.

శ్రీయుత మాడపాటి హనుమంతరావుగారు వెంకటకేశవయ్యగారి కృషిని కొనియాడిరి. వెంకటకేశవయ్యగారు విద్యార్థినులకు కొన్ని పద్యములలో వాత్సల్యముతో హితోపదేశము చేసి [illegible] ముగించిరి.

[illegible]

—

భాగ్యనగర అన్వేషణ [illegible]

[illegible]

బజారు ధరలు

దయ్యమగారాబాదు

(హైదరాబాదు నవాబుపులగంజు)

౧—౭—౧౯౩౮ వ

పల్లా రూపాయి ౧

కాశీ గోధుమలు			౧౮ ౬
గోధుమలు కెలాల్ల మొ॥			౧౧ —
బియ్యముదొడ్డువి కొ॥ మొ॥			౧౯౩
సానకరాలు	క్రొత్తవి		౧౫ ౪
డిటో	పాతవి		౧౬౫
కిచిడీ సా బాయులు	కొత్తవి		౧౫ ౧౫
,, రామసాగరాలు	కొత్తవి	,,	౧౩–౧౩౫
,, డిటో	పా॥	,,	౧౪౫–౧౬
,, పిహోడీలు	మొదలు	,,	[illegible]
అమర్ సర్ సన్న బియ్యం		,,	[illegible]
,, మోతీమాదు బియ్యం		,,	[illegible]
కందులు	పెద్దవి	,,	[illegible]
కందిపప్పు	పెద్దది	,,	౧౩–౧౩౫
పచ్చపెసలు		,,	[illegible]
పెసరపప్పు		,,	౧౪–౧౫
వర్లపెసలు		,,	[illegible]
మినుములు		,,	[illegible]
మినప పప్పు		,,	౧౫–౧౫౫
ఉలవలు		,,	౬౫–౬౫
జొన్నలు		,,	[illegible]
శెనగలు		,,	౧౨౫–౧౨౫
సెనగలు	కొత్తవి	,,	[illegible]
పప్పు		,,	౧౨–౧౨
అవుడు		,,	౩–౩౫
పత్తిగింజలు		,,	౬౫–౭౫
అలచందలు		,,	[illegible]
అనుములు		,,	౭–౮
బటానాలు		,,	[illegible]
తెల్లనువ్వులు		,,	౨౨–౨౩
బెల్లము		,,	౧౦౫–౧౧౫
ఎఱ్ఱచక్కెర		,,	౧౩–౧౪
తెల్ల చక్కెర	కేరంకి	,,	౧౨–౧౨౫
మదరాసుచక్కెర	,,		
వేరుసెనగ	చిన్నవి	,,	౧౭–౧౭
పసుపు		,,	౧౩–౧౪
మిరప కాయలు	మొదలు	,,	[illegible]
చింతపండు క్రొ॥	మొ॥		౨౦–౨౦౫
అల్లం	12 సేర్లకు మొదలు		[illegible]
సెయి	40 సేర్లకు		౪౨–౪౩
పుల్లగడ్డ	పల్లా 18		౪–౪౫
యెల్లిగడ్డ	,,		౨–౧౫
వేరుసెనగనూనె	12 సే॥		౩౫–౩౫౭
చింతపండు పాతది			[illegible]
కుసుమలు			[illegible]
గడ్డినువ్వులు			౧౩–౧౪
లంకలు			[illegible]
లంకపప్పు			[illegible]
లంకపిండి			[illegible]
ధనియాలు	మంగికేరి		[illegible]
సోమ	,,		[illegible]
[illegible]	,,		[illegible]
మెంతులు	,,		[illegible]
వెండి	౧౦౦ కి		[illegible]
బంగారము	తు ౧ కి		[illegible]
సవరను			[illegible]

—

[illegible]

విచిత్ర విశేషములు

—మిస్టర్ రాయడు—

[illegible]

[illegible]

౪

[illegible]

థియోబాల్డు ఉల్ఫుటోను

౧౭వ పేజి తరువాయి.

యుండకొకరాజ్యానికి నిరాటంకముగా పోవటకు యియ్యబడిన అనుజ్ఞాపత్రమొకటియు అక్కాగితాలలో గలవు.

ఇంకేమైనా చెప్పుకోదలచాయనిన త్వరగా ... విధించి దానికి కర్నలుగారి అనుమతినిమ్మ త్వరలో పొందవలెనని టోను న్యాయాధిపతిని గోరెను. అప్పుడు ఐర్లండులో బ్రిటిషు రాజప్రతినిధియాయున్న కార్నవాలిస్ ప్రభువు ఉత్తర ప్రత్యుత్తరాలలో యీ క్రింది భాగము వ్రాసెకనది, దానిని టోను విచారణకాలములో చదువుటకు న్యాయాధిపతి ఒప్పుకొనలేదు. "నాదేశీయుల ముప్పది లక్షల మందిని బానిసత్వమునుండి లేవనెత్తి ఐర్లండులో నొకజాతిని సృష్టించుటకు నేను పాటుపడితిని. ... మతములోని రెండు తెగలు పూర్వాచార పరాయణులకు, నవీన విధానావలంబులకుమధ్య వ్యక్తిచేకూర్చి అమానుషమును, అనాగరికమును, రాక్షసగుణమును అగు మతిద్వేషమును వరించుటకు ప్రయత్నించితిని. ... బుణము నే నన్నటికిని తీర్చుకొనజాలను. నేను చేసిన సేవను నన్ను వారెంతయో గౌరవాకరంచిరి. ఇవియేకాక—నాపైన అపవాదములు పుట్టినను నాజొర్బ్యసందర్భ స్నేహితులు ... నన్ను విడనేదు. ... ప్రతిష్ఠలనే దృష్టియందుంచుకొని తమ స్వార్థములను బోగొట్టుకొనిరి. ... నను. నాయెడల నమ్మకమునే కలిగియుండి నా అంతరాత్మ ప్రబోధించినట్లు నావిధిని నేను నెరవేర్చుచుండుటకై నన్ను వారు ... సంతసముగా సమ్మతింపజేసిరి. అట్లు ప్రవర్తించుటలో వారు (ఇది నా స్వవిషయము మనుకొను దు) ఈడులేనిదివి ప్రవర్తించిరి."

విచారణ పర్యవసానము టోనునకు మరణశిక్ష. రాజప్రతినిధి ఆతనిని తుపాకివాత వేయుటకు అంగీకరింపలేదు. టోనుకు శిక్షనంతరము నలుదినములలో నారాజద్రోహిగా ఉరితీయబడవలసినదని ప్రభుత్వాజ్ఞ. కాని టోను తన్ను ఉరితీసినట్టు తృప్తిని శత్రువులను పొందనివ్వలేదు. నవంబరు ౧౧వ తారీఖు రాత్రి తన కంఠనాళములలో నొకదానిని చాకుతో కోసివేసికొనెను.

ఈవిషయము ప్రజలెవ్వరికిని తెలియలేదు. ౧౨వ తేదీ ఉదయము వాస్యోకారుడును బుద్ధికలుడునగు జాన్ ఫిల్ పాట్ కర్రాన్ అను న్యాయవాది టోనును పునర్విచారణ చేయుటకును, సైనికాధికారుల చేతులనుండి అతనిని తీసివేయుటకును, ఉన్నత న్యాయస్థానములో దరఖాస్తు పెట్టెను. ఆతరువాత అతనికోరికలు న్యాయస్థానము అంగీకరించెను. ఆలస్యమైనట్లోను దురితయుబద్ధనవ కర్రాను వాదించెను.

తక్షణమే న్యాయస్థానపు ఉత్తరువులు, చేబూని సేవకుడొకడు టోనుకడకేగెను. కాని అప్పటివారు తాము సైనికాధికారుల ఉత్తరువులేనిదే టోను నాతని కప్పగించజాలమనిరి. ప్రధాన న్యాయమూర్తి షరీఫును, టోనున్ను, తన వానిని చేసుకొనవలసినదనియు, మేజరుఖాండ్రిను ... నిర్బంధింపవలసిన దనియు, తనవుత్తరువును క్రింది సైన్యాధిపతికి చూపి-చవలసినదనియు తీవ్రముగా ఆజ్ఞాపించెను. షరీఫ్ టోను అస్వస్థతగా నుండెననియు, కదల్చుటకు వీలు ... యని చెప్పెను. అంత ప్రధాన న్యాయమూర్తి ... తాత్కాలికంగా నాపుదల ఉత్తరువు చేసెను.

వారమువినములు టోను మరణబాధ ... వించెను. నవంబరు ౧౯వ తేదీ ౧౮వ సంవత్సరమునకీర్తి శేషుడయ్యెను. ఆ త్యాదినము ... ని టోనుదశను నాతనికనిగాలు ఉట్లు వర్ణించెను.

చీకటికొట్టులో రక్తసిక్తమైన చాపపైపరుండ సంయుక్త ఐరిషు సంఘ ప్రథమపురుషుడు—ఐరిషు స్వాతంత్ర్యోద్యమమున కాంతియైన వారంవరిలో (ఉజ్వలితతరము జ్యోతుల) నిముషముల లెక్క పెట్టుకొనుచు వారము రోజులు గడిపెను. అతని దగ్గరకు నెవ్వరిని పోనివ్వలేదు. ... క్షమించి తనకుటుంబాన్ని కతడు దూరస్థుడై పడియుండెను. ... పరిచారకుడు తప్ప నన్యులెవ్వరులేరు. ... పాదస్వనియే నాతని చెవి జేరుచుండెను. తుదివరకును అతడు తెలివితోనే ఉండెను. ప్రశాంతతవీడలేదు. తన దేశము కొరకును, స్వాతంత్ర్యముకొరకును, న్యాయము కొరకును, ధర్మముకొరకును ప్రాణము నర్పించుచున్నానను భావము తనని దృష్టిముందర ప్రకాశించుచున్నది. నాతని ధైర్యోత్సాహము సడలనియ్యలేదు. దేశభక్తునికి ఈభావనలు యెట్టిసందర్భములనైన ధైర్యసాహసోత్సాహాలను ప్రసాదించకమానవు. డబ్లిను నగర మందలి ప్రాఫర్డువీధిలో ౧౭౬౩వ సంవత్సరం జూన్ ౨౦వ తేదీని టోను జన్మించెను. అతని తండ్రి ... చేయుచుండెడివాడు అతని తాత కిల్డేరు ప్రాంతమున ... వ్యవసాయము చేయుచుండెడివాడు ౧౭౮౧వ సంవత్సరము జనవరి నెలలో టోను ట్రినిటీ కళాశాలలో జేరి ౧౭౮౯వ సంవత్సరములో న్యాయవాది తరగతులలో జేరి పట్టముపొందెను. కిలిదేరుజిల్లాలో బోడెన్స్టౌను ... దగ్గిర క్రైస్తవ దేవాలయావరణలో నాతని దివ్య శరీరము సమాధి చేయబడినది. ఐర్లండు నాటు ల ... శాస్త్రముగా ... ప్రతి సంవత్సరము ... ఆతని సమాధి దగ్గర ... చేసి ... తమ మృతిచెప్పుడు ... కాదు స్వాతంత్ర్యము కాంక్షించుచున్నది.

... నారాయణగూడ ...

అఖిలభారత స్థానిక స్వపరిపాలనా మహాసభ

ప్రథమ సమావేశము

సంస్థానములలో స్థానిక స్వపరిపాలనము వెంటనే స్థాపించుటకు హెచ్చరిక

అఖిలభారత స్థానికస్వపరిపాలన మహాసభయొక్క ప్రథమసమావేశము క్రొత్తఢిల్లీ పురమందిరమందు మార్చి ౨౯, ౩౦, ౩౧ వ తారీఖులలో జరిగెను. బ్రిటిషు భారతదేశములోచేరిన వివిధరాష్ట్రములనుండియే గాక, కొన్ని దేశీయ సంస్థానములనుండికూడ ప్రతినిధులు వచ్చియుండిరి. మొత్తము ౧౫౦ మంది ప్రతినిధులుపోయిరి. మైసూరుసంస్థానమునుండియు, కొల్హాపూరు సంస్థానమునుండియు ప్రతినిధులేగాక, మన హైదరాబాదు పురపాలకసంఘప్రతినిధిగ పోయిన దివాన్ బహాదూర్ అరవముదయ్యంగారును హాజరైరి. ౨౯ వ తేదిఉదయము సర్ గులాంహుసేన్ హిదాయతుల్లాగారు ప్రారంభోత్సవమును జరిపిరి.

మహాసభలో కార్యక్రమము ప్రారంభమగుటకుముందుగా పంచమజార్జిచక్రవర్తిగారి మరణముచే సభవారికి సంతాపముకలిగినట్లు తీర్మానించిరి. పిమ్మట గులాంహుసేనుగారు సభకు అగ్రాసనాధిపతిగ ఎన్నుకొనబడిరి. సభకు విజయముకోరుచు బ్రిటిషుమంత్రివర్గమందు ఇండియామంత్రియగు లార్డుజెట్లెండుగారును, లండన్ కౌన్సిల్ లో డిప్యూటీ మేయరైనమొదటిభారతీయులగు సి. యల్. కటియల్ గారును స్థానికస్వపరిపాలనకు సంబంధించిన సమస్తవిషయములను పరిగణించిన మాంటాగువారిసుగారును పంపినసందేశములను చదివిరి.

ఆహ్వాన సంఘాధ్యక్షుని సూచనలు

ఢిల్లీపురపాలకసంఘముయొక్క ఉపాధ్యక్షులగు హరిశ్చంద్రుడుగారు అహ్వానసంఘాధ్యక్షులు. వారు తమ ఉపన్యాసములో [౧] ఢిల్లీ అధికారులకు ఇష్టమైనవారినే ఈస్థానికస్వపరిపాలనా సంస్థలందు సభ్యులుగ నియోజించుపద్ధతిని పూర్తిగ ఆపవలెననియు, [౨] రానున్న క్రొత్తరాజ్యాంగములో రాష్ట్రీయశాసనసభలన్నియు ఎన్నుకొనబడిన ప్రతినిధులచేతనే పూర్తిగ నింపబడగలవు కావున స్థానిక స్వపరిపాలన సంస్థలకును అట్టిపద్ధతియే క్రింద పడగునని యు సూచించిరి.

అధ్యక్షుని సూచనలు

అధ్యక్షులగు సర్ గులాంహుసేన్ హిదాయతుల్లాగారు యుక్తవయస్సువచ్చిన వారికందరికిని ఓటిచ్చుహక్కు కొరకు ఉండవలెననియు, కొందరికి ప్రత్యేకముగ ఇచ్చిన స్థానములు అనిరుద్ధము చేయుపద్ధతి తొలగింపవలెననియు సూచించిరి. స్థానికస్వపరిపాలన సంస్థలలో ఉద్యోగులను తగినవారిని నియోగించుటకు ప్రత్యేకముగ నొక "పబ్లిక్ సర్వీస్ కమిషను" ఉండవలెననియు సూచించిరి.

రాయ్ చౌదరిగారి సూచనలు

పూర్వము కలకత్తా కార్పొరేషను యొక్క డిప్యూటీమేయరుగనుండిన రాయ్ చౌదరిగారు ఒకవ్యాసముచదివిరి. స్థానికస్వపరిపాలన సంస్థల విజయమునకు పౌరులు తమకర్తవ్యములనెఱుగుట ముఖ్యము. కనుక నాటివిగూర్చిన విజ్ఞానము వెదజల్లుటకై ఒకకేంద్రప్రకటన సంస్థను స్థాపింపవలెనని సూచించిరి. ఈసంస్థలలో పనులన్నియు మంచిగా జరుగుటకై నిరంకుశాధికారమును మొట్టమొదటనే నిర్మూలింపవలెనని సూచించిరి.

సత్యమూర్తిగారి సూచనలు

సత్యమూర్తిగారు ఉపన్యసించుచు స్థానిక స్వపరిపాలన సంస్థలు తమకు కావలసినవరకును పైనుండి దిగుమతి చేసికొనక తమఅధికారములగల సంఘాలుగనే తయారుచేసికొనుటకై యత్నించినచో అభ్యుదయము హెచ్చుగా నుండగలదని సూచించిరి. ఈసంస్థలలో స్వపరిపాలన ఎట్లు జరుగవలెనను విషయమై సూచనలు చెప్పిరి. అంతటితో ఉదయమునసభ చాలించబడెను.

సాంతగోష్ఠి

మధ్యాహ్నము [illegible] మేయరుగారు [illegible] గారు సభ [illegible] ఏకగుచ్చ పెట్టిరి.

సభలో అల్లరి

అంతట సంస్థానప్రతినిధులుకూడ సభ్యులుగాగల "భారతదేశ స్థానిక స్వపరిపాలనాభివృద్ధి కొరకలసంఘము" అను పేరుతో అఖిలభారత స్థానిక స్వపరిపాలన సంస్థల కేంద్రసంఘమునొకదానిని స్థాపించుటకై ఒకతీర్మానము ప్రతిపాదింపబడెను. ఆతీర్మానమును ఆ పేరును ప్రతికూలముగ తీవ్రముగ ఉపన్యాసములను గావించిరి. ఆతీర్మానమునకు సవరణలు సూచింపబడెను. సవరణలన్నియు త్రోసివేయబడి అసలుతీర్మానము ఆమోదింపబడెను. సభాకార్య నియమావళి తయారుచేయుటకై ఫె. సి. గుప్తాగారి అధ్యక్షతన సకలరాష్ట్ర ప్రతినిధులు చేరిన ఒకఉపసంఘము స్థాపింపబడెను.

[illegible]

ఈ ఉపసంఘమువారి నివేదిక పై చర్చతో ౩౧ వ తేదినాటి కార్యక్రమము ప్రారంభింపబడెను. మూడు గంటలకాలము చర్చజరిగిన తర్వాత కేంద్రసంఘ నియమావళి ఆమోదింపబడెను. కేంద్రసంఘ ప్రధానస్థానము ఢిల్లీనగరమునందుండును. స్థానికస్వపరిపాలనకు సంబంధించిన వ్యవహారములను బాగుపరచుటకై దేశీయ సంస్థానములందును, బ్రిటిషిండియా రాష్ట్రములందును ఉండు స్థానిక స్వపరిపాలన సంస్థలన్నిటికి [illegible] ఈసంఘముయొక్క ముఖ్యోద్దేశ్యము. స్థానిక స్వపరిపాలన విషయములు ప్రజలకు చక్కగ తెలియునట్లు గ్రంథములు ప్రచురించుటకై కేంద్రసంఘ ప్రకటనసంస్థ యొకటికూడ స్థాపితమైనది. ఈ ప్రజాసంస్థలకు సంబంధించిన ప్రత్యేకవిషయములను చర్చించుటకై అప్పుడప్పుడు సభలు జరుపబడగలవు.

మహాసభయొక్క రెండవ సమావేశము [illegible] ముందుగ ఎప్పుడైనను జరుపనిశ్చయించబడెను. స్థానిక స్వపరిపాలన సంస్థలయొక్క [illegible] హక్కులకు భంగము కలిగిన సందర్భములలో జోక్యము కలుగజేసికొనుటకు కేంద్రసంఘము ప్రయత్నము చేయును. ఆయా స్థానిక సంస్థల ఆదాయములనుబట్టి రూ ౧౦౦ లు మొదలుకొని రూ ౧౦౦౦ ల వరకు సంవత్సరచందాలు ఏర్పాటు చేయబడినవి. సభ్యులు రూ ౧౦ లు. పోషకులు రూ ౫౦౦ లు, శాశ్వతసభ్యులు రూ ౧౦౦౦ లు చెల్లింపవలెను.

సర్ గులాంహుసేన్ హిదాయతుల్లాగారు అధ్యక్షులుగను, రవిశంకరశుక్ల (మధ్యరాష్ట్రము), బి.సి.దత్త (బెంగాలు), జె.బి దాసు (సంయుక్తరాష్ట్రము), హరిశ్చంద్ర (ఢిల్లీ), చంద్రేశ్వరప్రసాద్ (బీహారు), హె. వి. దాసప్ప (మైసూరు), వీరలందరు ఉపాధ్యక్షులుగను, జి. యస్. గుప్తా జనరల్ సెక్రటరీగను, బి. యస్. [illegible] కార్యనిర్వాహక కార్యదర్శిగను, రాయ్ బహదర్ సోహన్ లాల్ (ఢిల్లీ) కోశాధికారిగను; అన్ని రాష్ట్రములకును చెందిన ౨౦ మంది ప్రతినిధులు సభ్యులుగనుగల ఒక కార్యనిర్వాహకవర్గ మెన్నుకొనబడెను.

కాంగ్రెసునాయకుల మరణమునకై విషాదము

పూర్వమొకప్పుడు కాంగ్రెసు అధ్యక్షులుగ నుండిన సర్ దిన్షా వాచాగారి యొక్కయు, శ్రీమతి కమలా నెహ్రూ గారి యొక్కయు మరణమునకై విషాదము ప్రకటించు తీర్మానము ఆమోదింపబడెను.

సుభాష్ చంద్రబోస్ గారి రాకకై సంతోషము

౩౧ వ తేది ఉదయము రెండు పదవుల తీర్మానములు గావించినపిదప మహాసభా ప్రథమసమావేశము సమాప్తమయ్యెను.

ఇదివరలో కలకత్తా కార్పొరేషనుకు మేయరుగనుండిన సుభాష్ చంద్రబోసుగారు తిరిగి మాతృదేశమునకు రానున్నారను శుభవార్తను మహాసభవారు తమసంతోషమును తెలుపుచు, బోసుగారిని అరెస్టుచేయరాదని ప్రభుత్వమువారిని కోరిరి.

౧౦ వ పేజీ చూడుడు

అఖిలభారత స్థానిక స్వపరిపాలన విధానము

౯ వ పేజీ తరువాయి

అంతర్జాతీయ పురపాలకసంఘసభ

౧౯౩౬ వ సంవత్సరము జూను నెలలో ఇంగ్లాండు దేశము [గ్లాసిగో పట్టణములో] అంతర్జాతీయము గను జరుగబోవు సభకు హిందూ దేశముయొక్క ప్రతినిధులుగ పోవుటకు కలకత్తా కార్పొరేషనుకు ఇదివరకు మేయరుగ నుండిన వర్షిరాజన పరిశ్రా గుగారును దక్షిణ హిందూస్థాన మునిసిపాలిటీయొక్క చేర్మెన అగు విఠల్‌చంద్రరాయ్ గారును ఎన్నుకొనబడిరి

మరుసమావేశము

దీనిని ఒకసంవత్సరములో డి కలకత్తాలో జరుపుటకు నిశ్చయించిరి అనగా ఏమన అంతర్జాతీయ మునిసిపాలిటీల మహాసభ హిందూదేశముయొక్క ఆహ్వానమును స్వీకరించిన ఎడల స్థానికస్వపరిపాలన మహాసభ జరుగదగిన కోటును నిర్ణయించు అధికారము కార్యనిర్వాహక వర్గమున కీయబడినది

అప్పుకోరుట

"భారతీయ స్థానికస్వపరిపాలన సంఘము" నకు బొంబాయి ప్రభుత్వముగాని రాష్ట్ర ప్రభుత్వములుగాని, ఋణములు ఇయ్యవలెననియు, ఆఋణములపై ప్రభుత్వమువారు తీసికొను ఋణములపై ఎంతవడ్డి ఇచ్చుచున్నారో, అంతమాత్రమే తీసికొనవలెననియు, అంతగా అవసరమైనచో నూటకి ఒకటి చొప్పున వడ్డిరేటును పెంచవచ్చుననియు ఒక తీర్మానము కోరుచున్నది. ఈఋణమును చెల్లించుటకు ౩౦ ఏండ్లగడువు ఒసగబడవలెను

రాష్ట్రసంఘములు

ప్రతిరాష్ట్రమందలి స్థానిక స్వపరిపాలన సంస్థలను చేరదీయు రాష్ట్రీయ కేంద్రసంఘము లను ఎన్నుకొనబడిన అధ్యక్షుడే ... ననియు, ఈ ఎన్నికను ప్రభుత్వముగాని, అవిశ్వాసతీర్మానము ... ఇం కొక తీర్మానము కోరుచున్నది

విద్యపై అధికారము

... యను స్థానికసంస్థల అధికారములో సుచసంకరచేయుటకై విద్యాసంఘములను వేరుగా నిర్మించుట మంచిపద్ధతిగాదని సభవారు తీర్మానించిరి

ఎన్నికలు-ఓట్లు

౨౧ ఎండ్లునిండిన ప్రతి స్త్రీకిని, పురుషునికిని స్థానికసంస్థలకు ప్రతినిధులను పంపుటకై జరుగు ఎన్నికలందు ఓటిచ్చుహక్కు ఉండవలెనని ఒకతీర్మానము సిద్ధాంతీకరించినది అల్పసంఖ్యాకులైన మతస్థులకును, ప్రత్యేకావసరములుగలవారికొందరికని కొన్ని ప్రత్యేకస్థానములను ప్రత్యేకించియుంచి వారలకు సంబంధించినవారిచేమాత్రమే ఆస్థానములకు ప్రతినిధులను ఎన్నుకొనుపద్ధతి అంగీకరించబడినది

అధికారములోనున్నసంస్థను తొలగించుట

ఏదైనా స్థానిక స్వపరిపాలనాసంస్థను ప్రభుత్వము చేయగోరినచో ముందుగా నిష్పాక్షికముగా విచారించవలెను, తప్పున్నట్లు నిర్ణయించిన తర్వాత, దానిని రద్దుచేసి మరలఎన్నికలు జరుగు ఏర్పాటు చేయుటకై తగిన శాసనములను రాష్ట్రీయ ప్రభుత్వములు గావించవలెనని యింకొక తీర్మానములో గలదు

సంస్థానములకు విన్నపము

కొన్ని సంస్థానము లలో ఇప్పటికిని స్థానిక స్వపరిపాలన సంస్థలు ఏర్పడి యుండలేదు అట్టి సంస్థానములలో వెంటనే స్థానిక స్వపరిపాలన సంస్థలను ఏర్పాటుచేయుటకై చర్యలు గైకొనవలసినదని మహాసభవారు విజ్ఞప్తి చేయుచున్నారని తీర్మానము ఆమోదింపబడెను

ఆమోదింపబడని తీర్మానము

కొన్ని సమయములలో ఉన్నతోద్యోగులు ఇతర ఉద్యోగులను తొలగించినచో, తొలగింపబడినవారు డిప్యూటీ కమిషనరులతో ఫిర్యాదు చేసికొనుటకు యిప్పటిపద్ధతి ఒప్పుచున్నది ఇది మంచిదిగాదనియు అట్టి ఫిర్యాదులను విచారించుటకు స్థానిక స్వపరిపాలన సంస్థలచే ఎన్నుకొనబడిన స్థాయిసంఘములకు అధికారమీయవలెనని ఒక తీర్మానము ప్రతిపాదింపబడెను కాని ఆ తీర్మానమునుగూర్చి ఒకరు సూచించి అభిప్రాయము తెలుపవలసినదని కేంద్రసంఘము కోరబడెను.

ప్రభుత్వ సహాయ ప్రార్థన

తమకు కేంద్రసంఘమునకు ప్రతి సంవత్సరము రూ ౧౦ వేల ద్రవ్యసహాయము నిచ్చుటకు — ఇట్లు అదమపక్షము కొన్ని సంవత్సరముల వరకైనను తోడ్పడుటకు ప్రభుత్వము ఒకతీర్మానముచే కోరబడెను



గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA

HYDERABAD-DECCAN

The First Telugu Bi-Weekly in Andhra Desa and the only Telugu Newspaper for H E H The Nizam's Dominions.

Vol. 10. | Monday 13—4—1936 | No. 92

థియోబాల్డు ఉల్ఫ్ టోను

ఐర్లండుదేశ స్వాతంత్ర్యసంపాదన చరిత్రయందు మూడవ గొప్పనాయకుడు

[గతసంచిక తరువాయి]

వ్యాసకర్త.—నందూరి వేంకట కృష్ణమాచార్యులు

ప్రయత్నంలో మరణించిన ఫ్రెంచి సైన్యాధికారులు ఖైదీలుగా పట్టుకొనబడిరి. ఫ్రెంచి సైన్యమునకు చెందిన యధికారి యగు ఎరల్ అఫ్ కౌలెజ అను వాడు వారివంకను విడువనట్లు చెను. టోను మాత్ర వారితో నుండెను. అంతేకాక వాతని యెవ్వరు గుర్తించలేదు. కాని ట్రినిటీ కాలేజీలో అతని సహాధ్యాయిగా యుండిన సర్ జార్జి హిల్ మీదు మార్గమునగాని ప్రవేశించి టోను-వారస్పాటున కాదు — ఆశ్చర్యము కో కాదు — అతని ఇంగ్లీషువారలకప్పజెప్పు నట్లేర్పాటు చేయుచెప్పి పలుకరించెను. మరుక్షణములో టోను ప్రక్కగదిలో అతని కొరకు వేచియున్న పోలీసువారిచేతిలో చిక్కెను. అపోలీసులు అతని యెనుపసంకెళ్లు వేయుటకు దరిచేరగనే టోను ఫ్రెంచి సైన్యోద్యోగినయియు, తానుధరించిన సైనిక దుస్తుల నవమానము చేయదగదనియు, వారల నుండలించి తనపలుకులవారు అలక్ష్యము సేయగ, టోను అదుస్తుల నవమానము కలుగకుండుటకై వాటిని తీసివైచెను. పమ్మట ఇంగ్లీషువారిచ్చిన ఓదుములకంటె సమాన పతకములకంటెను, నాకు నామాతృభూమిని గౌరవించినందులకిచ్చిన యీసంకెలలు పాల్పటం పంతోషజనకమని పలుకుచు తన కాలుచేతుల నాసంకెలలకు అప్పగించెను. అంతట టోను తన నామేక డబ్లిన్ నగరమునకు గొనిపోబడెను. అచట ఇంగ్లీషు సైన్యములో అంతకుపూర్వము ఎప్పుడును పనిచేయనప్పటికిని ద్రోహులను రాజద్రోహులని చెప్పి విచారించి వారల శిక్షించుటకు ఏర్పరచిన ప్రత్యేక న్యాయస్థానములున్నను మాని, సైనికోద్యోగులు నున్నారిముందర వాతనిని విచారణకు పెట్టిరి.

నవంబరు ౧౦ వ తేదీన టోను విచారణప్రారంభమయినది. డబ్లిను నగరములోని సైనికన్యాయాలయములో రంగస్థలములు టోను ఫ్రెంచి సైనికోద్యోగులు ధరించు దుస్తులను ధరించి విచారణకు నిలువబడెను. అతని ముఖమునందు ఆవేశచిహ్నమొకటియైనను లేకుండెను. అప్రశాంత ముఖము జడగాని తడబాటుగాని లేనిఆకంఠధ్వని తేజోవంతమైన అనేత్రములు భయభ్రాంతులై యున్నప్పుడు అసభ్యులకందరకు నాతని ధీర హృదయమును వేనోళ్ల చాటి చెప్పుచుండెను.

ఆ విచారణ చరిత్ర ౧౮౨౬ వ సంవత్సరమున అమెరికాదేశమున వాషింగ్టన్ నగరములో టోను కుమారునిచే వ్రాయబడి ప్రకటింపబడిన టోను జీవితగ్రంథమునుండి ఉద్ధరింపబడినది.

న్యాయస్థానములో ప్రభుత్వన్యాయవాది టోనును రాజద్రోహము చేసినట్లు అంగీకరించుచాయని ప్రశ్నించెను. దానికి టోను న్యాయస్థానానికి నేను అనవసరశ్రమను కలిగించను. సాక్షుల విచారణలో ప్రొద్దుపుచ్చను. నేరము చేసినట్లు అంగీకరించుచు కోర్టులో చదువుటకు నేను తయారుచేసిన వాజ్మూలమును చదువుటకు అనుజ్ఞమాత్రము కోరెదనని జవాబు చెప్పెను. అందుకు అతని వాజ్మూలము కృతిమించకుండకుండిన విశదమని కోర్టు నుడివెను.

టోను లేచినిలువబడి ఈవిధంగా చదివెను.

"సైనిక న్యాయాధ్యక్షా! సభ్యులారా! ఐర్లండులో బ్రిటిషు ప్రభుత్వమునకు విరుద్ధముగా పని చేసినట్లు సాక్షులద్వారా ఋజువు చేయవలసిన శ్రమ మీ కివ్వను. నా యౌవ్వనదశనుండియు ఐర్లండు ఇంగ్లండు దేశముల మధ్యగల సంబంధము ఐర్లండు దేశానిక నాశనహేతువనియును ఆసంబంధము పూర్తిగా వదలిపోయినగాని ఈ దేశమునకు స్వాతంత్ర్యముగాని, సౌఖ్యముగానిలేదనియు నేను తలచుచుంటిని. తరువాత నాకుకలిగిన అనుభవములు, నాకళ్లముందర జరిగినవిషయములన్నియు నాతలంపులను ధృఢపరచినవి. తత్ఫలితముగా ఈరెండుదేశములను విడదీయుటకై నా సర్వశక్తుల వినియోగింప నిశ్చయించుకొంటిని. స్వశక్తివల్ల ఐర్లండు పరదాస్యబంధములనుండి విడుదలలేదని నాకు తెలుసును అందుచేత సహాయము ఎక్కడ దొరుకునాయని వెదకులాడుచుంటిని. అట్టి కష్టములు పడుచున్నాను గతిపోవయున దొరకిన చాలునను పరిస్థితులలో నున్నాను. నేను మంచి అవకాశముల నెన్నిటినో త్రోసిపుచ్చితిని. నాదేశము యెడల నా విద్యుక్తధర్మమని యెంచినదానిని మరిపెట్టుకుండ ఫ్రెంచి ప్రజాస్వామిక ప్రభుత్వము మాతగా గాని ముప్పది లక్షల" అంతట ఖైదీ వాజ్మూలము అతనిపై తేబడిన నేరమునకు సంబంధించినదికాని కాదని న్యాయస్థానాధ్యక్షుడు అడ్డుతగిలెను.

ఐరిషు ప్రజలలో ఒక తెగవారి (అనగా సంయుక్త ఐరిషు సమాజసభ్యుల) హృదయములఉద్రేకపూరితులుగ జేయుటకు టోనువాక్యములు తోడ్పడునని న్యాయస్థానము దానికి య్యకొనజాలదని ఒకసభ్యుడు పలికెను.

ఖైదీ తన వాజ్మూలమును గవర్నరుదగ్గరకు పంపి తప్పించుకొను ఉద్దేశ్యమైనదో, ఏభాగము అతని వాజ్మూలములో నున్న, విపరీతఫలితము కలుగుననిప్రభుత్వ న్యాయవాది నుడివెను. న్యాయస్థానాధ్యక్షుడు టోను సైధారణిని కొనసాగించుటకు ముందు కొంచెము యోచించవలసినదనెను.

టోను—నేను ఇకముందు చెప్పుటకు మిగిలినదానిలో మీకు కష్టము కలిగించునదేదియు నుండదనుకొనెదను. నేనుఎవరికష్టములు నివారింప సంకల్పించితినో అక్కృతఘ్నులగు ప్రజలకు నా కృతజ్ఞత తెలుపుటయే తలంపు.

అధ్యక్షుడు—నీతలంపునకును, నీ నేరమునకును సంబంధమేదియు లేదనుకొనెదను. నీవు నేరము చేయలేదని రుజువుపరచుటకుగాని దానిపాటునిగాని చెప్పుటకు నీ కేమయిననున్న చెప్పవలసినది. కడ మాల్పవలదని కోరుచున్నాను.

టోను — ఫ్రెంచి సైన్యమునకును నాకును గల సంబంధవిషయమై కొన్నిమాటలు చెప్పెదను. ఫ్రెంచి ప్రజాస్వామిక ప్రభుత్వములో గల యేపక్షమునకు చెందనప్పటికిని, ధనముచే నప్పటికిని నన్నుబలుపున్నకుండ స్వలాభముకొరకు పాటుపడనందున నాసద్భావముచే నన్ను ఫ్రెంచిసైన్యములో నున్నతస్థానానికి తెచ్చినవి దానిలోని సైన్యాధికారులనమ్మకమునకు నేను పాత్రుడనైతిని. ఫ్రెంచి ప్రభుత్వ కార్యనిర్వాహకవర్గమువారిచే విశ్వసింపబడిన సైన్యాధికారుల పొగడ్తలకెక్కితిని. ధైర్య సాహసోత్సాహములుగల నాసహచరుల ప్రేమకును, మన్ననలకును కూడ పాత్రుడనైతినని చెప్పుటకు నాహసించుచున్నాను. పైసంగతులు స్మృతికి తెచ్చుకొన్నంతనే నాహృదయము ఉత్సాహముతోను — తృప్తితోను నిండిపోవుచున్నది. అత్యాహాసమును మీరు విధించు ఏఘోరశిక్షగాని, ఏవిపత్తులుగాని నాశనము చేయజాలవు. అణుమాత్రము తగ్గింపజాలవు. నాదేశాన్ని రక్షించుకొనుటకును, దాస్యశృంఖలమునుండి తప్పించుటకును నేను ఫ్రెంచి జాతీయప్రభుత్వముచేరితిని. అందుకొరకే గ్రేటుబ్రిటను వారిమధ్య యుద్ధము చేయుటకు చేరితిని. ఎవరితో పోరాడుట నాకు సంకల్పమో, నాకు సౌభాగ్యకరమైనదో అట్టి బ్రిటిషువారి ఓడలతో సాగరము నిండియున్నదని తెలిసియును నాప్రాణాలర్పించుటకు సిద్ధపడి నేను ఫ్రెంచి నావికా సైన్యములో కూడ పనిచేసితిని. నాజీవితములో ఇతరవిషయములన్నింటిని త్యజించితిని. దారిద్ర్యమును స్వీకరించితిని. నాహృదయేశ్వరిని నిరాధారిగాను, నాబిడ్డలను తండ్రిలేనివారిగను చేసితిని. ఆసర్వసంగ పరిత్యాగము పిమ్మట నేడు నేను దేనికొరకు పోరాడుట న్యాయమనియు, ధర్మమనియు, మనఃపూర్వకముగా విశ్వసించి పనిచేసితినో అట్టి నాదేశస్వాతంత్ర్యము కొరకై ఈనాప్రాణములర్పించుట ఏమంతగొప్పమాట? ఈ నిర్భాగ్యదేశ మనేక కష్టములకు లోనయ్యెనని చెప్పుకొనగా వింటిని. నాకు చాల దుఃఖము కలిగినది. కాని మిమ్మందరనొకటి ప్రార్థించెదను. గత నాలుగు సంవత్సరములు నేను ఐర్లండులో లేనని మరచిపోకుడు. వాటిబాధ్యత నామీద విధించకుడు. ధర్మయుద్ధము ద్వారా రెండుదేశములను విడదీయ నేను ప్రయత్నించితిని. బహిరంగముగ యుద్ధము ప్రకటించినపుడియేకాని హానికరమగు జరిగిన హత్యాకాండమంతయు రహస్యముగానే జరిగినదిగాన నేను బాధ్యుడగానని మరల చెప్పుచున్నాను. నేను దానికి చాల విచారించుచున్నాను—రెండుపక్షాలవారు—బ్రిటిషు ప్రభుత్వము, ఐరిషుప్రజలు—చాల ఘోరకృత్యములకు పాల్పడిరట. ఇట్టి ఘోరకృత్యములు జరిగినందుకు నేను చాల దుఃఖపడుచున్నాను. వాటినిపూర్తిగా ఖండించుచున్నాను. నన్ను, నానడవడిని, నాభావాలను, ఎరిగినవారందరు నేచెప్పినది సత్యమని బలపరచగలరు. వారికి నేను వేరే చెప్ప నవసరంలేదు. ఇటువంటి నేరము సంపర్భమున జయముకలిగిన చాలును. సామాన్యులు జయాపజయదృష్టితోనే సర్వము విమర్శించెదరు. జార్జి వాషింగ్టన్ అమెరికా స్వాతంత్ర్యయుద్ధములో జయముగాంచెను. కోసియస్కో అపజయముపొందెను. తీవ్రముగా శత్రువునైన నాశ్చర్యచకితునిజేయు ధైర్య సాహసములతోనే యుద్ధము చేసితిని. తరువాత వచ్చిన పట్టుకొన్నవారిక శాశ్వత కళంకముగా నేను ఖైదీగా పట్టుబడితిని. హంతకునివలెనే గొలుసువేయబడి యిక్కడకు తీసుకొనిరాబడితిని. ఇతరులకు తెలియుటకై నేను దీనిని చెప్పుచున్నాను నాకు యెట్టైనను ఒకటే. నామనోధైర్యము నాకు తెలుసును అయినను ప్రార్థనాపూర్వకముగాని, దీనముగాగాని మాట్లాడుట నాకిష్టము. ఇంగ్లండు ఐర్లండు దేశాల మధ్యగల సంబంధాల విషయమై నేను వ్రాసినట్లుగాను, పలికినట్లుగాను, చెప్పినట్లుగాను, చెప్పబడువాటి నన్నిటిని నేను మరల శపథము చేసి చెప్పెదను. నేను ఆలోచించి విధించుకొన్న నియమాలప్రకారమే నా సర్వకార్యముల చేసితిని. వాటినిగూర్చి అన్యులతో సంభాషించితిని. తత్ఫలితములుఅనుభవించుటానికి సర్వసిద్ధమను. మాసంఘములోని సుగతసభ్యులు తేమ విధిని తప్పక నెరవేర్చెదరు. నేను నాకర్తవ్యమును యథావిధిని నిర్వహించెదను."

న్యాయాధిపతి టోను చెప్పవలసినది యింక యేమైనా యున్నదాయని యడిగెను. అంతట టోను మరల యిట్లు చెప్పసాగెను.

"శిక్షవిషయమై నాలుగుమాటలు చెప్పగోరెదను. ఫ్రెంచిదేశములో నావంటి నేరస్థులకు తుపాకులబారి పడవేయు శిక్ష విధించెదరు. నాకుకూడ సైనికునికిచ్చు మృతినియ న్యాయాధిపతిని కోరెదను. పదిమంది సైనికులచే కాల్చివేయించ కోరెదను. ఇదికూడ ప్రాణభిక్షమునకు వల్లకాక, నేనుధరించు నీఫ్రెంచి సైనికదుస్తులకు అగౌరవము కలుగకుండుటకై కోరెదను. నాదగ్గరగల యీకాగితములు ఫ్రెంచి సైన్యములో నాపదవిని, నేనుచేసిన సేవను, తెల్లము చేయును. అవిచూచిన నేను వేసగాడను గాక, నిజమైన ఫ్రెంచి సైనికుడనని తెలియును.

ప్రభుత్వ న్యాయవాది—నీవు యీ పట్టుగోర కాగితములు నీవు నేరము చేసినట్లు రూఢి చేయును.

టోను—ఓ! అదినాకు బాగుగా తెలియును. నేను ఇదివరకే నేరము ఒప్పుకొంటిని. ఇప్పుడు నాదగ్గరగల విశ్వాసముల నీకాగితములు పూర్తిగా ఋజువు చేయుననికూడ ఒప్పుకొనుచున్నాను. కాగితములు న్యాయాధిపతిచే పరిశీలింపబడెను. ఫ్రెంచి సైన్యములో నాకు [illegible] నియోగించు ఉత్తరువు [illegible] [illegible]

Printed and Published by B. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad. Editor K. Balakrishna Reddy.